మంచి ముత్యం లాంటి
ఆమె జీవితంతో
చెలగాటాలాడాలని
ప్రయత్నించిన
అతడేమయ్యాడు?

# అందని చిలక

కాకాని కమల
కథ

రాత్రి పన్నెండు కావస్తోంది.

మెన్స్ హాస్టల్ నిశ్శబ్దంగా వుంది.

నిద్రపట్టని జగన్ మంచంలో అసహనంగా పొర్లాడుతున్నాడు.

అతని మనసంతా తెగని ఆలోచనలతో పాములబుట్టలా వుంది.

... ... ...

ఏరా జగన్! ఆ రోజు నడిరోడ్డుమీద మన ఫ్రెండ్స్ అందరి మధ్యనా... పెళ్లంటూ చేసుకుంటే హిమబిందునే చేసుకుంటానని, లేకపోతే ఆజన్మ బ్రహ్మచారిగా వుండిపోతానని శపథం చేశావుకదట్రా? కాని... ఒరే... రేపు నీ ప్రియురాలు హిమబిందు పెళ్లికి నిశ్చయ తాంబూలాలు తీసుకుంటున్నారుట. మరి ఆజన్మ బ్రహ్మచారిగా వుండిపోతావా లేక..."

"... ..."

ఆజన్మబ్రహ్మచారిగా వుండిపోయే ఖర్మ మన జగన్‌కేమిట్రా? వాడికి కండబలం లేదా గుండెబలం లేదా? ధనబలం లేదా? వాడు హీమాన్‌రా. కృష్ణుడు రుక్మిణ్ణి ఎత్తుకుపోయినట్లు మనవాడు ఆ హిమబిందు పెళ్లిపీటలమీంచి ఎత్తుకునిపోయి తనదాన్ని చేసుకుంటాడు. వాడు నీలా పిరికి పన్నాసి కాదు..."

ఆ చీకట్లో తలగడకి ముఖం రుద్దుతూ రెండు చేతుల్తో అసహనంగా కణతలు నొక్కుకున్నాడు జగన్.

తల్లికి జ్వరంగా వుందని బెంగపడిందని తండ్రి తంతి పంపితే గ్రామానికి వెళ్లి వారం రోజుల తరువాత తిరిగి హాస్టల్‌కి వచ్చిన జగన్‌కి క్లాస్‌మేట్ హిమబిందు



పెళ్లివార్త అశనిపాతంలా అనిపించింది. దెబ్బ తిన్న అతని మనసు పగతో బుసలుకొడుతో ంది. అర్ధరాత్రి దాటుతున్న అశాంతితో నిద్ర దూరం అయింది. గదంతా చీకటిగా వుంది.

అతని మనసుకూడా చీకటిగా వుంది. అంత చీకట్లోనూ అతని మెడలోని బంగారు గొలుసు జిగజిగ మెరుస్తూంది. అతమ

పడుకున్న మంచం ప్రక్కన చిన్నబల్లమీద ఖాళీ బ్రాందీ సీసా గ్లాసు పడి వున్నాయి.

జగన్ కాలితో కసిగా ఆ సీసాని ఒక తన్ను తన్నాడు. సీసా అంతెత్తు గాలిలో ఎగిరి గోడని కొట్టుకుని నేలమీదపడి భళ్లున బద్దలయ్యింది..

కాలేజి బ్యూటీగా పేరుకెక్కిన తన క్లాస్‌మేట్ హిమబిందు అందం కవ్విస్తున్నట్లు కళ్లముందు కదులుతుంటే జగన్ శరీరం ఉద్రిక్తతతో వేడెక్కసాగింది.

"తను ఎంతోమంది ఆడపిల్లల్ని చూశాడు. తన డబ్బు, అందం ఎరవేసి స్నేహం చేశాడు. కాని ఈ హిమబిందు అందని చిలక అయింది. కొరకరాని కొయ్య అయింది. తనకే ఎదురుతిరిగింది. లెక్కేమిటని సవాలు చేసింది. అలాగని చేతకానివాడిలా నోరుమూసుకుని వూరుకోవడమా? నో... నెవ్వర్...!

దానికోసం ఒకప్పుడు తను అందంగా తపించాడు? దాని పొందుకోసం ఎంత ఆరాటపడ్డాడు? తన ఆత్మాభిమానం అందం — అభిజాత్యం అన్ని చంపుకుని దేబిరించాడు. కాని... ఆ డెవిల్... తనని నడివీధిలో తన ఫ్రెండ్స్ ముందు అవమానించింది. రెండు చెంపమీద కొట్టింది. తను గుండె లోతుల్లోంచి పొంగిన రక్తంలో ముంచి వ్రాసిన ప్రేమలేఖని తన ఎదురుగానే చించి మురికాల్వలోకి వేసింది.

పోనీ...

అక్కడితో ఆగిందా ఆ రాక్షసి?

ఊహూ...

ప్రిన్సిపాల్‌కి తనపై రిపోర్టు ఇచ్చి వార్నింగ్ ఇప్పించింది. ఆ డెవిల్... తనని కాదవడానికి అసలు తనకి ఏం తక్కువని? కోనసీమ ఏరియాలో పాతికెకరాల చెరుకు తోట, పదిహేనెకరాల్లో అంటుమామిడిచెట్లు, పది ఎకరాల్లో వరిపంటకి తనుఏకైక వారసుడు. అందంలో మన్మధుడు. సరదా చవిచూపగల రసికుడు. శృంగారం తెలిసిన సంపూర్ణ పురుషుడు.

కాని —

ఆడపిల్ల... హిమబిందులాంటి ఆడపిల్ల ప్రేమించడానికి అవి సరిపోవుట! వినయం, విధేయత, తెలివితేటలు కావాలిట. నీతి వుండాలిట. అవన్నీ తనకు లేవని ఎవరన్నారు. తను భోగి కనుక ఆడపిల్లల స్నేహాలు చేశాడు.

జేబులో డబ్బుంది గనుక ఫ్రెండ్స్‌తో జల్సాలు చేశాడు.

అంతమాత్రం చేత తను తెలివి, గుణం లేనివాడేనా? నీతి మరచినవాడేనా? చదవి ఉద్యోగం చేస్తేనే పొట్టగడవాలన్న కర్మం తనకి లేదు. అందాకే డిగ్రీలో కొన్నిసబ్జక్టు మిగిలిపోయినాయి.

ఆడది ఇంట్లో కూర్చుని పప్పురుబ్బినట్లు చదివితే ఆ వెధవ బోడి పరీక్ష తను పాస్ కాకపోయాడా?

అది... ఆ డెవిల్ నడిరోడ్డుమీద ఏరోజు అయితే తనని చెంపదెబ్బ కొట్టిందో ఆ రోజే తను శపథం చేశాడు ఫ్రెండ్స్ ముందు.

పెళ్లంటే చేసుకుంటే ఆ హిమబిందునే చేసుకుంటానని లేకపోతే ఆజన్మబ్రహ్మచారిగా వుండిపోతానని.

ఇప్పుడు తన శపథాన్ని సవాలు చేస్తున్నట్లు హిమబిందు పెళ్లి నిశ్చయం అవుతుంది. తను చాతకాని వెధవలా — తన ఫ్రెండ్స్‌ము

ందు చవటలా — గాజులు తొడుక్కోవాల్సిందేనా? తన ప్రెస్టేజి ఏంగాను?

నో...

ఏదో ఒకటి చెయ్యాలి.

ఏం చెయ్యగలడు? అసహనంగా మంచులో పొర్లుతున్న జగన్ మెదడులో మెరుపు మెరిసింది. అప్పటికప్పుడు మనసులో ఒక పథకం రూపుదిద్దుకుంది.

"హిమబిందు తన సొత్తు అయ్యే మార్గం కనిపించింది. కాస్త నెమ్మదించిన మనస్సుతో నిద్రలోకి జారాడు.

○ ● ○

ఆ మర్నాడు చీకట్లు విడకుండా లేచి 'ఫ్రెష్' అయి తన మోటర్‌బైక్‌మీద ప్రాణమిత్రుడు అంజి రూమ్‌కి వెళ్లాడు.

తనకొచ్చిన కష్టం, ఆ కష్టాన్ని గట్టెక్కించడానికి తను ఆలోచించిన పథకం అన్నీ అంజికి చెప్పి —

"ఒరే అంజీ! నా ప్లాన్ సక్సెస్ అవ్వాలంటే అందుకు నీ సహకారం కావాలిరా" అన్నాడు అర్థిస్తున్నట్టు.

"తప్పకుండారా జగన్. నువ్వు నా ప్రాణమిత్రుడివి. నీ మాట నేను ఎప్పుడైనా కాదన్నానా? నే తినే తిండి, చదివే చదువు, కట్టే గుడ్డ, తాగే బ్రాంది, కాల్చే సిగరెట్టు అన్నీ నీ భిక్షే కదరా. నువ్వు అడగాలేగానీ నా ప్రాణం కావాలన్నా ఇస్తాను" అన్నాడు ఆవేశంగా అంజనేయులు.

"థాంక్స్‌రా. అందుకే నీ దగ్గర పరుగెత్తుకొచ్చాను" అన్నాడు ఆనందంగా. మిత్రుడ్ని కౌగిలించుకుంటూ.

ప్లాను ప్రకారం చేయాల్సిన పథకాన్ని వాళ్లు ఇంకోసారి చర్చించుకుని ఇద్దరు విడిపోయారు. "ఈరోజుతో దాని బతుకే ఫినిష్" అనుకుంటూ కసిగా బైక్ స్టార్ట్‌చేశాడు జగన్.

○ ● ○

సాయంత్రం ఐదుగంటలు కావస్తోంది. రైల్వే ప్లాట్‌ఫాం జనంతో కలకల్లాడుతోంది. రాబోయే రైలుకోసం ఎదురుచూస్తూ బెంచి



మీద హిమబిందు కాబోయే భర్త, అత్త, మామ, ఆడపడుచు కూర్చుని వున్నారు. జగన్ చెప్పిన పథకం ప్రకారం అప్పటికే అంజి వాళ్లకి కాస్త చేరువగా వున్న స్తంభానికి ఆనుకుని ముఖానికి పేపరు అడ్డం పెట్టుకుని జగన్‌కోసం ఎదురుచూస్తున్నాడు.

ఇంతలో బైక్ బయటపెట్టి టిక్కెట్టు తీసుకుని ప్లాట్‌ఫాం మీదికి వచ్చాడు జగన్.

దూరంనుంచే అంజిని గమనించికూడా గమనించనట్టు గబగబా దాటుకుంటూ పోతున్నవాడల్లా హఠాత్తుగా ఆగి "హాయ్ బ్రదర్! ఏంటి ఇక్కడున్నావ్?" అంటూ మిత్రుడి భుజంమీద చెయ్యి వేశాడు.

"ఓర్ని నువ్వా! మా ఫ్రెండ్ ఒకడు ఈ లైన్‌లో వస్తున్నాడు. రిసీవ్ చేసుకుందుకు వచ్చును. మరి నువ్వేమిటి ఇలా వచ్చావ్?"

"మా అంకుల్ వచ్చాడ్రా. రేపు వూరికి వెళ్లిపోతాడుట. టిక్కెట్టు రిజర్వేషన్‌కోసం వచ్చాను"

"ఒరేయ్ ఇది విన్నావురా?"

"ఏదిరా. నువ్వో పెద్ద బిబిసివి. అన్నీ వండర్‌లే చెప్తావ్" అన్నాడు ఓరగా హిమబిందు కాబోయే అత్తింటి చుట్టాలకేసి చూస్తూ.

వీళ్ల సంభాషణకి వాళ్లు ఇటే తలతిప్పడంతో అంజిలో హుషారు ఎక్కువైంది. గొంతు పెంచుతూ —

"ఇది అలాంటిలాంటి న్యూస్ కాదురా బాబూ! వండర్ వండర్‌రా బాబూ! మన కాలేజీ బ్యూటీ హిమబిందు జ్ఞాపకం వుందా?"

"ఎవరూ? ఆ తాల్లూకాఫీసు గుమస్తా సీతారామయ్య కూతురు... దట్ డేరింగ్ గాల్ హిమబిందేనా?"

"బిందో చెంబో ఆ సీతారామయ్యకూతురు హిమబిందు గురించేరా బాబూ నే చెప్తుంట. దాని పెళ్లి సెటిలయ్యిందిట"

"వ్వాట్? ని...జ్జమా? ఆ ఫ్రీబర్డ్ పెళ్లా?"

"నిజవేరా బాబూ. సెవెంత్ కాదు ఎయిత్ వండర్. దానిపెళ్లి అనగానే మన ఫ్రెండ్స్ అందరూ ముక్కుమీద వేలేసుకుని నవ్వలేక ఛస్తున్నారు"

"అయితే మళ్లీ ఎవడ్నో ముంచిందన్న మాట"

"అన్నమాట ఏమిటి? వున్నమాటే"

"ఇంతకి ఎవడ్రాబాబూ! దాన్ని పెళ్లాడే దౌర్భాగ్యుడు. దాని ఒళ్లంతా రోగాలతో పుచ్చిపోయింది. నానా తంటాలుపడి నయం చేసుకుంది. అయినా అసలు దానికి పెళ్లేవిట్రా! రోజుకొకడి స్కూటర్‌మీద చక్కర్లు కొడుతుంది. ఒక్కడికి కట్టుబడి వుండగలదా?" ఆశ్చర్యం ఒలకపోశాడు.

"వుంటుందో ఎగిరిపోతుందో ఎవడికి తెలుసు. పైగా ఆ సీతారామయ్య యాభైవేలు కట్నం ఇస్తున్నాడట"

"యాభైవేలా! అంత డబ్బు ఆ ముసలాడికెక్కడిదిరా. కాలేజి ఫీజుకి డబ్బు లేదని రాత్రిళ్లు మన హాస్టల్ గదుల్ని పావనం చేసేది కదరా" భళ్లున నవ్వాడు వెకిలిగా జగన్.

"అలా సంపాయించిన డబ్బే అయి వుంటుంది. అరె. రెక్క వాలింది. ట్రైన్ వస్తుందేమో" అన్నాడు ఖంగారుగా అంజి.

"ఓకె. నువ్వు నీ ఫ్రెండ్‌ని రిసీవ్ చేసుకోరా. నేను టిక్కెట్టు రిజర్వేషన్‌కి

వెడతాను'' అంటూ నాలుగడుగులు జగన్ ముందుకి వెళ్లాడో లేదో ''అబ్బా'' అంటూ అంజి పెట్టిన వెర్రికేకకి అదిరిపడినట్టు వెనక్కి తిరిగాడు.

అప్పటికే ఘోరం జరిగిపోయింది.

ఎవరో ఎత్తుగా బలిష్టంగా, హ్యాండ్‌సమ్‌గా వున్న ఒక యువకుడు అంజిని కాలరు పుచ్చుకుని ఎడాపెడా ఫెళ్లుఫెళ్లున వాయిస్తున్నాడు.

అంజి ఆ దెబ్బలకి ఆగలేక కళ్లు తేలేస్తున్నాడు. అంజి ముక్కులోంచి నెత్తురు చుక్కలు రాలుతున్నాయ్. పడ్డవి రెండు దెబ్బలే. కానీ ప్రాణం కడగట్టింది. అప్పుడు గమనించాడు ఆ యువకుడ్ని పరిశీలనగా. హిమబిందు కాబోయే అత్తింటివారు కూర్చున్న బెంచికి దగ్గరలో ఆ యువకుడు నిల్చుని ఆసక్తిగా వాళ్ల సంభాషణ వినడం. ఆసక్తిగా వీళ్ల సంభాషణ వింటున్న అతని ముఖం వెలాతెలా పోవడం... కాని...

''ఏరా రాస్కెల్? ఏం మాట్లాడుతున్నావురా! హిమబిందు ఎవరో తెలుసా! మా మామయ్య సీతారామయ్య కూతురు. మా మామయ్య తల్చుకుంటే యాభై వేలు కాదు. అంతకు నాలుగురెట్లు ఇవ్వగలడు. స్వగ్రామంలో పొలం పుట్రా వున్న మా మావయ్య ఒక్క కూతురి పెళ్లి చేయలేని దీనస్థితిలో లేడు. కాలేజీ ఫీజుకోసం నీలాంటి వెధవల్ని ఆశ్రయించవలసిన దౌర్భాగ్యం హిమబిందుకి అసలే లేదు. కట్నం కామకల్తో ముడిపడింది కాదురా మాబంధం. మేనత్త మేనమామలన్న అనుబంధంతో ముడిపడిందిరా. నువ్వు నీలాంటి జులాయి వెధవలందరూ కాలేజిలో పొగ్గె ఊళ్లో ఆడపిల్లల్ని నానారకాలుగా కాల్చుకుతింటున్నారని మావయ్య, బిందుకూడా నాకు చాలాసార్లు చెప్పారు. పరాయి ఆడపిల్లలగురించి నీలాంటి కుత్సితం వెధవలు ఏదో వాగినంత మాత్రాన నే నమ్మెయ్యడానికి నేను బుద్ధిహీనుడ్ని కానురా. చదువుతోపాటు, వివేకం, విచక్షణ, ఆలోచనాజ్ఞానం వున్నవాడ్ని. నీలాంటి వె

# రిటైర్


కామాక్షితో చెప్పింది మీనాక్షి.

''ఈరోజుతో మా వారు రిటైరైపోతున్నారు''

''ఆ విషయం అంత సంతోషంగా చెబుతున్నావే''

''ఇకమీదట ఇంట్లో మిగిలివుండే చిన్న చిన్న పనులుకూడా ఆయనే చేస్తారుగా''

— కె.వి.మధుసూదనరావు (కాకినాడ)



ధవల్ని ఆశ్రయించవలసిన దౌర్భాగ్యం నాకు ఎందుకీ అసలే లేదు. కట్నం కానుకల్తో ముడిపడింది కాదురా మాబంధం. మేనత్త మేనమామలన్న అనుబంధంతో ముడిపడిందిరా. నువ్వు నీలాంటి జులాయి వెధవలందరూ కాలేజిలో పోగై ఊళ్లో ఆడపిల్లల్ని ?కారకాలుగా కాల్చుకు తింటున్నారని మా మామయ్య, బిందుకూడా నాకు చాలాసార్లు చెప్పారు. పరాయి ఆడపిల్లలగురించి నీలాంటి కుత్సితం వెధవలు ఏదో వాగినంత మాత్రానే నమ్మేయ్యడానికి నేను బుద్ధిహీనుడ్ని కానురా. చదువుతోపాటు, వివేకం, విచక్షణ, ఆలోచనాజ్ఞానం వున్నవాడ్ని. నీలాంటి వెయ్యమంది బాకాలు పట్టుకుని ఊదినా హిమబిందు గురించి చెడ్డమాట నేను నమ్మను. పుట్టిన క్షణంనుంచి హిమబిందు గురించి నాకు తెల్సు. పేరుకు తగ్గట్టే స్వచ్ఛమైంది మా హిమ... మామయ్య మీలాంటి వెధవలగురించి నాకు చాలాసార్లు చెప్పి బాధపడ్డాడు. మీకు తెలుసో తెలియదో మీ ప్రిన్సిపాల్‌గారే కాలేజీలో మూగిన మీ రౌడీమూకగురించి నాతో ఫోనులో స్వయంగా మాట్లాడారు. ఎందుకో తెలుసా? నేను మా ఊళ్లో ఏరియా సర్కిల్ ఇన్స్పెక్టర్ని. ఈ ఊళ్లో ఆడపిల్లలకి రౌడీ వెధవల పోరు ఎక్కువైందని, అవినీతి, కుత్సిత రాజకీయం, మత్తుపదార్థాల రవాణా జరుగుతుందని నాకు తెల్సింది. ట్రాన్స్ఫర్‌మీద ఇక్కడికి వస్తున్నాను. ఇంకొకసారి నాకాబోయే భార్య, మా అత్తకూతురు హిమబిందు జోలికి వచ్చినా, పిచ్చిపిచ్చిగా వాగినా మీరు శాశ్వతంగా సెంట్రల్ జైలు కటకటాలు లెక్కపెట్టవలసి వస్తుంది. మైండ్ యువర్ బిజినెస్''

గట్టిగా పట్టుకున్న అంజి కాలర్ని ఒక్కసారి కుదిరించి తోశాడు. వెనక కాలితో పక్కనే వున్న జగన్ని ఒక్క తాపు తన్నాడు. అప్పటికే చుట్టూ జనం కూడారు. పక్కగా వున్న రైల్వే పోలీసులు ఈ గలాటాకి గబగబా అక్కడికి వచ్చారు.

హిమబింద్ ఫియాన్సి అరుణ్ తన ఐడెంటిటీ కార్డు చూపిస్తూ ''ఈసారికి ఈ వెధవల్ని వదిలెయ్యండి. మళ్లీ ఇటువంటిదేదన్నా జరిగితే లాకప్‌లో పారెయ్యండి. ఒక్కరాత్రి అందులో వుంటే తెల్సి వస్తుంది శిక్ష అంటే ఏమిటో'' అన్నాడు.

అప్పటికే అంజి జగన్ పిక్క బలం చూపించారు. అందని చిలకకి ఆశపడి చావుతప్పి కన్ను లొట్టబోయినట్టు అయింది ఆ ఇద్దరి పరిస్థితి. కాని చిలక అందిన ఆనందంతో అరుణ్ ముఖం వేయి రేకుల అరవిందం అయింది.

